APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చలు ఫలించాయి 2లో



ఖద్దర్ నేతలు.. మందు కావాలా..? బాబు..! 2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 21-01-2025 | సంపుటి : 15 | సంచిక : 188 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## దావోస్‌లో దిగిన రేవంత్ టీం!

- దావోస్ చేసుకున్న సిఎం రేవంత్ బృందం
- పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం




**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్‌రంజన్ ఇతర ప్రతినిధులున్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో

మిగతా 2వ పేజీలో...

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
- తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
- హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్, ముఖేశ్ అంబానీ

2లో





## రైతు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీ!

- వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి?
- రైతులు, కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి?
- వ్యవసాయ శాఖమంత్రికి, కమిషన్‌కు పార్టీ అధ్యక్షుడికి నివేదిక అందజేత
- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి తెస్తాం! కేటీఆర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు దారితీస్తోన్న వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై అధ్యయనానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశామని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలోని కమిటీలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, జోగు రామన్న, పువ్వాడ, అజయ్, ఎమ్మెల్సీలు ఎంసీ కోటిరెడ్డి, యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, రసమయి బాలకిషన్, అంజయ్య యాదవ్ సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సాగుకు ఎదురవుతున్న గడ్డు పరిస్థితులు,రైతుల ఆత్మహత్య లకు కారణాలు, ఇతర అంశాలతో కూడిన నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమీషన్‌కు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి సమర్పిస్తారని తెలిపారు. రెండు వారాల పాటు రాష్ట్రంలోని

మిగతా 2వ పేజీలో...

## జంప్ జిలానీలకు వేళాయె!

### గోడ మీద పిల్లివాటం ప్రదర్శనకు సిద్ధం!

- స్థానిక సంస్థల ఎన్నికల తరుణంలో గ్రామాల్లో నాయకుల హడావుడి
- వేరే పార్టీ నాయకుల్ని పార్టీలోకి తీసుకొని టిక్కెట్లిస్తే సహించం!
- ఖరాఖండిగా చెబుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస-్తున్నాయని వార్తలు వస్తున్న తరుణంలో మండలంలోని పలు గ్రామాల్లో గల రాజకీయ నాయకులు గోడ మీద పిల్లి వాటాన్ని ప్రదర్శించడానికి సన్నద్ధమవుతున్న నేపథ్యం. అన్నా!నమస్తే ! బాగున్నరాయే. జెర మీ పార్టీలోకి మమ్మల్ని తీసుకోరాదే! అని బీఆర్ఎస్ నాయకులు జంపింగ్ చేయడానికి కసరత్తులు జరుపుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి రావడానికి మండలంలోని పలు గ్రామాల్లో గల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రాథమిక సమాచారం. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ వస్తుందో? ముందే అంచనాలు తయారు చేసుకుని ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేసిన నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్ లో టచ్ లో ఉన్నట్లు సమాచారం.ఆయా గ్రామాలలో గల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో మాట్లాడి వారి సూచనల మేరకు పార్టీలోకి తీసుకుందామా ? వద్దా? అని కాంగ్రెస్ నాయకులు లోతుగా ఆలోచన చేస్తున్నారని సమాచారం. కాగ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో పార్టీ నాయకులు అడ్డగోలుగా వ్యవసాయ భూములు, ఖరీదైన ప్లాట్లు, లగ్జరీ కార్లను కొనుగోలు చేసుకుని దర్జాగా చక్కర్లు కొడుతున్నారు. వీరి అక్రమ ఆస్తుల పై విచారణ జరిపించాల్సింది పోయి బీఆర్ఎస్ నాయకులతో కాంగ్రెస్ నాయకులు చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నారు. రాజకీయంగా ఎదిగి పెట్టుబడులు వ్యాపకంగా ఉన్న వారిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని సీనియర్ కాంగ్రెస్ నాయకులకు టికెట్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ నుండి తీసుకుని ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తే మద్దతు ఇస్తామని

మిగతా 2వ పేజీలో...

## పెట్టుబడులకు ఎపి స్వర్గధామం

- పెద్ద ఎత్తున పెట్టుబడులతో రండి
- 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో చంద్రబాబు పిలుపు

**అమరావతి- నీలగిరివార్త :** రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనుకూలంగా ఉందని, పెద్ద ఎత్తున ఇన్వెస్ట్ చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. 'జాబ్స్ ఫర్ తెలుగు' కార్యక్రమంలో భాగంగా ఏపీలోనూ, యూరప్ లోనూ ఉద్యోగ, ఉపాధి, పెట్టుబడి అవకాశాలపై తెలుగు పారిశ్రామికవేత్తలు ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఇప్పటి వరకు పశ్చిమాసియా, అమెరికా దేశాలకు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు తరలివెళ్లారని, ఇప్పుడు యూరప్‌లోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.



వర్కర్లకు ఇమ్మిగ్రేషన్ పాలసీలు అనుకూలంగా మారుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా యూరప్‌లో తెలుగు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించిన పుస్తకాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. య-ూరప్‌లో క్రిప్టో తరహా ఆర్థిక వ్యవస్థను స్టార్టప్‌గా పెట్టామని తెలుగు పారిశ్రామిక వేత్తలు వివరించారు. ఏపీని క్రిప్టో జోన్, క్రిప్టో ఇన్నోవేషన్ హబ్‌గా


మిగతా 2వ పేజీలో...

## నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ

- రెండుగా చీలిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ క్యాడర్
- మొన్నటి వరకు అంతా బానేవున్నా అసలు కథ ఇప్పుడే షురూ
- తమ హవానే నడుస్తుందని భావించిన కోమటిరెడ్డి వర్గానికి ఇబ్బందులు
- పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని అనుచరులపై గరంగరం!
- అసంతృప్తికి అసలు కారణం మార్కెట్ కమిటీ కార్యవర్గమేనట

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** కోమటిరెడ్డి వర్గం అసంతృప్తికి ఇటీవల నియమించిన చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కొత్త కార్యవర్గమేనట. నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ నడుస్తోంది. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల విషయం లోఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నట్లుగా మారాయట పాలిటిక్స్. నకిరేకల్ మార్కెట్ సెగ్మెంట్‌లోని కమిటీల నియామకంలో తమ వర్గానికి, సీనియర్ నేతలకు అన్యాయం జరిగిందని భావిస్తోందట కోమటిరెడ్డి టీమ్. వేముల వీరేశంతో బీఆర్ఎస్ నుంచి







కాంగ్రెస్‌లో చేరిన నేతలకు నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారని ఆ నేతలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటంటూ లోకల్ లీడర్లు గళమెత్తున్నారట. దీంతో ఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నట్లుగా మారిపోయిందట సీన్. మొన్నటి వరకు అంతా బానే కనిపించినా నకిరేకల్ నియోజకవర్గం లో అసలు కథ ఇప్పుడే షురూ అయిందన్న టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో అధికార పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందని

మిగతా 2వ పేజీలో...

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : కేటీఆర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే

మిగతా 2వ పేజీలో...

## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్ధరణ

### ప్రకటన విడుదల చేసిన యూబి సంస్థ



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుం టుందని తెలిపింది.గత రెండేళ్ల

మిగతా 2వ పేజీలో...

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

### పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు

**సంగారెడ్డి- నీలగిరివార్త :** పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది...





మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త



## ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరికలు

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం ముత్తన్ పేట్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. మాజీ ఎంపీటీసీ రవి దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీలో చేరిన గ్రామస్తులకు ఎమ్మెల్సీ దండే విఠల్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ పేదప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఉచిత బస్సు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు లు జారీ చేస్తుందని గుర్తుచేశారు. ముత్తన్ పేట్ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌటాల మాజీ ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, చింతలమేపల్లి మాజీ ఎంపీపీ డుబ్బుల నానయ్య, టిపిసిసి సభ్యులు అర్షాద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీవార్ధన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ నేతల వినతిపత్రం

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి :** మందమర్రి పట్టణ భారత్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు జంగిల్ రవీందర్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు సోమవారం పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జంగిల్ రవీందర్ మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఎక్కడికక్కడ వెలసిన ఫ్లెక్సీలతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రధాన మలుపుల వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయడంతో వాహనాదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం ప్రకారం ఫ్లెక్స్ బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల మున్సిపాలిటీకి నిధులు రావడం జరుగుతుందని అన్నారు. ఇట్టి బోర్డుల ద్వారా మున్సిపాలిటీకి ఎంత మెరకు నిధులు జమ అయినవి అని ప్రశ్నించారు. మినీ ట్యాంక్ బండ్ కోసం లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలకు ఆహ్లాదంగా ఉండకుండా ఆ ప్రాంతంలో ఫ్లెక్సీలు వెలిసినవి వాటిపై కూడా చర్యలు తీసుకోగలరని మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టి బి జి కె యస్ యూనియన్ నాయకులు మేడిపల్లి సంపత్, రాజశేఖర్, కొంగల తిరుపతి రెడ్డి, సూరిబాబు, మద్ది శంకర్, కనకయ్య, కొండల్ రావు, అశోక్ ఇతర యూత్ విద్యార్థి సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడులకు ఏపి స్వర్గధామం

మొదటిపేజీ తరువాయి..

తీర్చిదిద్దే అవకాశముందని తెలిపారు. దీనిపై చంద్రబాబు పలు ఆసక్తికర ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ఆయన వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్, ఎంపీ టీజీ భరత్ ఉన్నారు. ఏపీలో మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్ అండ్ డీ, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ప్రెసిషన్ ఇన్‌స్టుమెంట్స్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నారా లోకేశ్ కోరారు. పరిశ్రమల ఏర్పాటుకు ఏపీలో పూర్తి సానుకూల వాతావరణం ఉందన్నారు. 'మా ప్రభుత్వం ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తోంది. దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. అనుమతులన్నీ 15 రోజుల్లో ఇచ్చేలా ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేశాం. ఏపీలో తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, ఎయిర్ కనెక్టివిటీ ఉన్నాయి. విశాఖపట్నం, కాకినాడ, కృష్ణపట్నం నౌకాశ్రయాలు ఉన్నాయి. త్వరలో భోగాపురం ఎయిర్‌పోర్టు, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయి' అని లోకేశ్ తెలిపారు.

## బీఆర్ఎస్ అధ్యయన కమిటీ!

మొదటిపేజీ తరువాయి..

అన్ని ప్రాంతాల్లో కమిటీ అధ్యయనం చేస్తుందని తెలిపారు. ఏడాది కాలంలో వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులు ఏమిటి? సన్నచిన్నకారు రైతులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటో?అధ్యయనం చేస్తుంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసి రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి పెంచుతామని కేటీఆర్ వెల్లడించారు.

## తెలంగాణలో బీర్ల సరఫరా పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి..

నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో యూబీఎల్.. సరఫరాను పునరుద్ధరించింది.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

**వాషింగ్టన్- నీలగిరివార్త :** అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.

# ఖద్దర్ నేతలు.. మందు కావాలా..? బాబు..!

- ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో బ్లాక్‌లో మద్యం అమ్మబడును
- ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచే విచ్చలవిడిగా అమ్మకాలు
- కమీషన్ ఇస్తే చాలు.. ఎన్నికేసులైనా ఓకే
- పట్టణాలలో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు
- ఒక్కో క్వార్టర్ బాటిల్‌పై రూ.50 అదనం
- సెబ్, పోలీసులు, మద్యం దుకాణాల కుమ్మక్కు
- ఉదయం 6నుంచి 11, రాత్రి 9 నుంచి ఉదయం 6 గంటల వరకు డిమాండ్



**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త:** ఓ పల్లెలో పనిచేసే కూలీ సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వచ్చేసరికి చీకటిపడింది.మద్యం మీద మనసు పడింది.పది కిలో మీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్తే కానీ మద్యం బాటిల్ తెచ్చుకోలేడు.అంత ప్రయాస ఎందుకులే అని ఊర్లోనే రహస్యంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి వద్దకు వెళ్తాడు.రూ.150 విలువైన మద్యం బాటిల్‌ను అతడి నుంచి రూ.200కు కొనుగోలు చేశాడు.ఇదీ ప్రకాశం జిల్లాలో గల ప్రతి గ్రామాల్లో జరుగుతున్న తతంగం.! ప్రకాశంజిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు విచ్చల విడిగా సాగుతున్నాయి. ప్రకాశంజిల్లా కేంద్రం శివారు ప్రాంతాలు మొదలుకొని మారు మూల పల్లెల వరకు దాదాపు ప్రతి పంచాయతీ పరిధిలో మద్యం ఏరులై పారుతోంది.ఆ మద్యం విక్రయించే వ్యక్తి ఒకప్పటిలా చిన్న దుకాణం పెట్టుకుని ఉండడు. సాధారణంగా అందరిలో కలిసిపోయే వ్యక్తే అయి ఉంటాడు. రహస్యంగా తన ఇంట్లో నుంచో, తెలిసిన వాళ్ల ఇంట్లోనే ఉంచి అమ్ముతుంటాడు.ఇదంతా కర్ణాటక మందు కాదు.. మన రాష్ట్రంలో దొరికే మద్యమే. మద్యపాన ప్రియులు పెరిగిన రీతిలోనే బెల్ట్‌షాపులు ఎక్కువ య్యాయి.అలా కంటికి కనిపించని బెల్ట్‌షాపులు జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చేశాయి.

### ఇక్కడ రూ.10 ఇచ్చి..అక్కడ రూ.50 కమీషనా..?

చూడటానికి ఆంధ్రా మద్యమే అయినప్పటికీ కమీషనలో మాత్రం పెద్ద వ్యాపారమే జరుగుతోంది.అమ్మకాల ఆధారంగా వారం లేదా పది రోజులు టార్గెట్‌గా పెట్టుకొని మద్యం బాటిళ్లు తీసుకెళ్తుంటారు.కొందరు 30 నుంచి 50వరకు పరిమితమైతే,ఇంకొందరు కేసుల వరకు వెళుతుంటారు.ఒక్కో కేసుకు 48మద్యం బాటిళ్లు వస్తాయి. ఇలా పెద్ద సంఖ్యలో కొనేవారు మద్యం షాపులో పనిచేసేవారికి ఒక్కో క్వార్టర్ బాటిల్‌కు రూ.10 కమీషన ఇస్తారని సమాచారం.ఇలా కమీషన్లు పుచ్చుకుంటూ ఎన్ని కేసులైనా ఇచ్చేస్తారని సమాచారం.దీనికి తోడు అలా మద్యం విక్రయించినందుకు సైతం టార్గెట్ పూర్తవుతుంది. ఇక ఆ మద్యం తీసుకొచ్చి విక్రయించే వారు బయటివారికి ఒక్కో క్వార్టర్ బాటిల్ పై రూ.50 అధికంగా విక్రయిస్తుంటారు. అందులో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు,డిస్కౌంటులు ఉండవటా..?

### బేరం కుదిరితే ఓకే..లేకపోతే కేసులా..?

ప్రస్తుతం నడుస్తున్నది ప్రభుత్వ మద్యం దుకాణాలు కావడంతో అటు సెబ్ సిబ్బందికి,ఇటు పోలీసస్టేషన్లలో పనిచేసే సిబ్బందికి బాగానే పరిచయాలుంటున్నాయి. దీంతో ఎక్కువ మద్యం తీసుకెళ్లే వారి జాబితా, బెల్ట్‌షాపులు నిర్వహించి ఎక్కువ ధరకు మద్యం అమ్మేవారి పై దృష్టి సారిస్తారు.వారిపైనే ఎక్కువ నిఘా ఉంచుతారు.అలాంటి వారి నుంచి కొందరు పోలీసులు వసూళ్లు చేస్తున్నట్లు సమాచారం.బేరం కుదిరితే పైసలు పుచ్చుకుంటున్నారని, బేరం కుదరకపోతేనే కేసుల వరకు వెళ్తున్నారని సమాచారం..! ప్రకాశంజిల్లాలో ఇలా మద్యం విక్రయాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్న కేసులు నమోదు కాకపోవడం వెనుక బేరసారాలే ప్రధాన కారణమనే ఆరోపణలున్నాయి..?ఇక పోలీసస్టేషన్లలో ఉండే పని చేసే పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల్లో నెలమామూళ్లు మాట్లాడేసు కుంటున్నారని సమాచారం..!

### ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు...

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో మంచి బ్రాండ్లు అమ్మడం లేదనే విమర్శ మొదటి నుంచి ఉంది.గతంలో వైనషాపులు ఉదయం 6గంటలకే తెరిచేవారు.ఇప్పుడు ఉదయం 11గంటలకు గాని తెరవరు.పొద్దున లేస్తే మద్యం పడకపోతే షివరింగ్ వచ్చేసే మద్యపాన ప్రియులు లేకపోలేదు.ఇలాంటి వారు,11గంటల వరకు ఆగలేక ఉదయమే బెల్ట్‌షాపుల వద్దకు వెళ్తారనే ప్రచారం ఉంది..! సాయంత్రం 6గంటల నుంచి మద్యం తాగే వారి సంఖ్య ఎక్కువ.మండల కేంద్రాలకు దూరంగా ఉంటున్న గ్రామాల వారు పెట్రోల్ ఖర్చు,టైమ్ వేస్ట్ అనుకుంటూ అక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నా రట.అక్కడ అమ్మే మద్యం బాటిళ్లు సైతం వైనషాపులో రూ.150లకు దొరికేవేనట..! బాగాలేవని ప్రఖ్యాతి గాంచిన కింగ్స్‌వెల్,దారుహౌస్, హైదరాబాద్ బ్లూ,రాయల్‌ప్యాలెస్ లాంటి క్వార్టర్ బాటిళ్లను రూ.200లు అమ్ముతారు.

ఇలా ఉదయం 6గంటల నుంచి 11గంటల వరకు, సాయంత్రం 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు డిమాండ్ ఉంటుందంటా మారి..పాపం ఈ ఉదాంతమంతా ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి తెలియకపో వడంతో..? పాపం బెల్ షాపులను అరికట్టలేక సతవిధా లుగా నిజాయితీ గల అధికారులతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ రాష్ట్రంలో ఒక్క బెల్ట్ షాపును కూడా మూపించలేక తెగ బాధ పడిపోతుండటం గమనార్హం..?

# ఒరిస్సా ముఖ్యమంత్రితో చర్చలు ఫలించాయి : ఉప ముఖ్యమంత్రి

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి:** నైని బొగ్గు గనుల ద్వారా ఈ సంవత్సరం మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఒరిస్సా రాష్ట్రంలోని కోణార్క్ లో జరుగుతున్న మూడవ జాతీయ మైనింగ్ మంత్రుల సదస్సు సందర్భంగా ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాంజీతో భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఒరిస్సా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో నైని బొగ్గు గనిని స్థాపించేందుకు ఒడిస్సా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సంపూర్ణమైన మద్దతు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన కృతజ్ఞత తెలియజేస్తున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖలో పేర్కొంటూ ఒడిశా ముఖ్యమంత్రికి అందజేశారు. గత సంవత్సరం జూలై 24న ఒడిశాలో జరిగిన సమావేశాన్ని ఎప్పటికీ మర్చిపోలేను అని, ఆ చర్చలు ఫలవంతం అయ్యాయని తెలిపారు. నైని క్యాప్టివ్ బ్లాక్ అయినందున బొగ్గు గని నుంచి ఉత్పత్తి చేసిన బొగ్గును తెలంగాణ రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా జైపూర్ లోని 800 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జైపూర్ విద్యుత్ ప్లాంట్ నైనీ గని నుంచి దాదాపు 1000 కిలోమీటర్ల దూరంలో ఉంది, లాజిస్టిక్స్ లో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సింగరేణి ఒడిశాలోని నైనా బొగ్గు గని సమీపంలో పిట్ హెడ్ ఓవర్ ప్లాంట్ గా 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని భావిస్తోందని అన్నారు. దీని ద్వారా ఉత్పత్తి వ్యయం తగ్గడంతో పాటు, ఉత్పత్తి అయిన బొగ్గు లాభదాయకంగా ఉపయోగించే అవకాశం ఉంటుందని భావిస్తున్నామని ఒరిస్సా సీఎంకు అందించిన లేఖలో తెలిపారు. 20వ ఈ పి ఎస్ (ఎలక్ట్రికల్ పవర్ సర్వే) నివేదిక ప్రకారం రాబోయే మూడు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్కు భారీ డిమాండ్ ఉంటుంది అని అన్నారు. 1.5.2024న యం ఓ సి కార్యదర్శి రాసిన లేఖ ద్వారా గనులకు దగ్గరగా కొత్త థర్మల్ విద్యుత్ ప్లాంట్లను స్థాపించాల్సిన అవసరం ఉందని అన్నారు. రవాణా ఖర్చును తగ్గించడం, నాణ్యమైన విద్యుత్ సరఫరా, పర్యావరణాన్ని పరిరక్షించడం వంటి అంశాల నేపథ్యంలో గని నుంచి విద్యుత్తు ఉత్పత్తి లాభదాయకంగా ఉంటుందని లేఖలో పేర్కొన్నారు. సింగరేణి అధికారుల బృందం, ఒడిస్సా అధికారుల బృందంతో జరిగిన చర్చల్లో భాగంగా జరపాడ/తుకుడ %ద% హండప్ప /బనినాలిని సైట్లు రెండు రాష్ట్రాలకు చాలా ప్రయోజనకరమైనవి, ఇవి ఉపాధి అవకాశాలను సృష్టించడంతోపాటు సానుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధిని అందిస్తాయని లేఖలో పేర్కొన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని నైని బొగ్గు గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో 1600 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టును స్థాపించడానికి తగిన భూమిని కేటాయించేందుకు, ఏర్పాట్ల చేసేందుకుకు సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నట్టు డిప్యూటీ సీఎం తన లేఖలో పేర్కొన్నారు.



## దావోస్‌లో దిగిన రేవంత్ టీం!

మొదటిపేజీ తరువాయి..

నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా దావోస్ లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ

మొదటిపేజీ తరువాయి..

పాత, కొత్త కాంగ్రెస్ పార్టీ అంటూ క్యాడర్ కూడా రెండు వర్గాలుగా విడిపోయారనే చర్చ జరుగుతోంది. ఇక నామినేటెడ్ పోస్టుల ఇష్యూ మరింత చిచ్చురేపిందట. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత మండలం.

### తమ హవానే నడుస్తుందని భావించి న కోమటిరెడ్డివర్గానికి ఇబ్బందులు?

ఒకప్పుడు నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలు 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్ సెగ్మెంట్‌లో కలిశాయి. దీంతో నకిరేకల్ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డికి బలమైన క్యాడర్, అనుచరవర్గం ఉంది. అందుకే ఎన్నికలకు ముందు వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుముఖత కోసం చాలా రోజులు ఆగాల్సి వచ్చిందని అంటుంటారు.అయితే అధికారం లోకి వస్తే తమ హవానే నడుస్తుందని భావించిన కోమటిరెడ్డి వర్గం అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయనిఫీలవుతుందని సమాచారం.

### అసంతృప్తికి అసలు కారణం మార్కెట్ కమిటీ కార్యవర్గమేనట

కోమటిరెడ్డి వర్గం అసంతృప్తికి ఇటీవల నియమించిన చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కొత్త కార్యవర్గమేనట. చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల్లో మొదటి నుంచి పార్టీ జెండా మోసినోళ్ల పేరు ఒక్కటి లేదట. బయట నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టారట. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించిన నర్రా మోహన్ రెడ్డిది టీడీపీ, బీఆర్ఎస్ బ్యాక్ గ్రౌండ్. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి కాంగ్రెస్‌లోకి వచ్చారు. అక్కడ ఇదే పోస్ట్‌పై సీనియర్ నేత పోకల దేవదాసుతో పాటు చాలా మంది సీనియర్లు గంపెడాశలు పెట్టుకున్నారట. అటు కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచరుడు చిన్న వెంకట్ రెడ్డి కూడా తన వర్గానికే మార్కెట్ చైర్మన్ పదవి ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేసినా భంగపాటే ఎదురైందట. ఇక నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లోనూ సేమ్ సీన్. అక్కడ కూడా కొత్త మార్కెట్ చైర్మన్‌గా గుత్తా మంజులా రెడ్డిని నియమించారు. ఈమె కూడా ఎన్నికల ముందు వేముల వీరేశంతో కలిసి బీఆర్ఎస్ నుంచి వచ్చారు. ఒక నామినేటెడ్ పోస్టుల విషయం లోనే కాదు.మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు అంటే చాలు. సదరు నేతను దూరం పెడుతున్నారట ఎమ్మెల్యే వేముల వీరేశం. తనతో పాటు పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని గుస్సా అవుతున్నారు సీనియర్ కాంగ్రెస్ లీడర్లు. కనీసం అధికారిక కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వడం లేదని అసంతృప్తి చెందుతున్నట్లు తెలుస్తుంది

### పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని అనుచరులపై గరం గరం!

అనుచరులపై గరం గరం అసలు పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇంత అవమానం ఎదుర్కోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎన్నోసార్లు చెప్పుకుంటూ బాధ పడ్డారట క్యాడర్, లీడర్లు. వేముల వీరేశం చేరికను వ్యతిరేకిస్తే విన్నారావద్దూ వద్దూ అంటే కావాలని తెచ్చి పెట్టుకున్నారు. ఇప్పుడు చేయడానికేమీ లేదని తన అనుచరులపై గరం గరం అవుతున్నారట మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దాంతో మింగలేక కక్కలేక..అలా అని పార్టీని వీడలేక అయోమయంలో పడిపోయారట కోమటిరెడ్డి వర్గం నేతలు.

### ఒక నామినేటెడ్ పోస్టుల విషయంలోనే కాదట!

ఒక నామినేటెడ్ పోస్టుల విషయం లోనే కాదు.మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు అంటే చాలు.సదరు నేతను దూరం పెడుతున్నారట ఎమ్మెల్యే వేముల వీరేశం. తనతో పాటు పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని గుస్సా అవుతున్నారు సీనియర్ కాంగ్రెస్ లీడర్లు. కనీసం అధికారిక కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వడం లేదట. అనుచరులపై గరం గరం అసలు పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇంత అవమానం ఎదుర్కోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎన్నోసార్లు చెప్పుకుంటూ బాధ పడ్డారట క్యాడర్, లీడర్లు. వేముల వీరేశం చేరికను వ్యతిరేకిస్తే విన్నారా?వద్దూ! వద్దూ! అంటే కావాలని తెచ్చి పెట్టుకున్నారు.ఇప్పుడు చేయడానికేమీ లేదని తన అనుచరులపై గరం గరం అవుతున్నారట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. దాంతో మింగలేక కక్కలేక..అలా అని పార్టీని వీడలేక అయోమయంలో పడిపోయారట కోమటిరెడ్డి వర్గం నేతలు.

## సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

## జంప్ జిలానీలకు వేళాయె!

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులతో లోపాయకారి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిసింది. పార్టీలో ఉన్న వారిని కాకుండా వేరే పార్టీ నాయకులను పార్టీలోకి తీసుకువచ్చి పార్టీ టికెట్లు ఇస్తామంటే తాము ఊరుకునేది లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖరాఖండిగా చెబుతున్నారు. అధికార పార్టీలో చేరితే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి అవసరమైతే రిజర్వేషన్ అనుకూలంగా తెచ్చుకోవచ్చనే ఆలోచన లో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులతో టచ్ లో ఉన్నారు. ఇటీవల కులగణన జరిగిన నేపథ్యంలో రిజర్వేషన్ లు వస్తాయని పలు రాజకీయ పార్టీల నాయకులు చెబుతున్నారు. రిజర్వేషన్ మారిస్తే ఎన్నికల నిర్వహణ పై కోర్టు నుండి స్టే తీసుకువస్తామని పలువురు రాజకీయ నాయకులు వ్యాఖ్యానిస్తున్నట్లు సమాచారం.

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

మొదటిపేజీ తరువాయి..




ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. 1950 లో నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమ్జర్జన్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని రఘునందన్ రావు విమర్శించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 21-1-2025




# నల్లమల అడవి ప్రాంతంలో ద్విచక్ర వాహనము కారు ఢీ.. ఒకరికి తీవ్ర గాయాలు



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 20.
ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, మోట్ల మల్లికార్జునపురం, నల్లమల అడవి ప్రాంతంలో నంద్యాల నుండి దోర్నాలవైపు వస్తున్న ది చక్రవాహనాన్ని సోమవారము మధ్యాహ్నము గుర్తు తెలియని కారు ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న నం ద్యాలకు చెందిన ప్రభాకర్ కు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి, సమాచారం అందుకున్న కొర్రపోలు ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని గాయ పడిన ప్రభాకర్‌ను కొర్రపోలు ప్రభుత్వ వైద్యశా లకు తరలించి ప్రధమ చికిత్స అనంతరము ప్రభాకర్‌ను కో ర్ర పోలు వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిమిత్తము. మెరుగైన వైద్యం కొరకు సిహెచ్‌సి ( కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్) తరలించారు. మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

# శివదీక్ష స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారంభం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 20.
ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, గంగా పార్వతి చెన్న మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు శివదీక్ష స్వాముల సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం ప్రారం భిం చారు. శివ స్వాములకు 20-1-2025 తేదీ ( సోమవారం) నుండి41 రోజులపాటు అన్న సం తర్పణ కార్యక్రమం నిర్వహించబడుతుందని శివ దీక్ష స్వాములు సోమవారం తెలిపారు. కావున ప్రతి శివ దీక్ష స్వాములు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రతి ఒక శివ దీక్ష స్వా ములు తప్పని సరిగా వినియోగించుకోవాలని, శివదీక్ష స్వాముల, సేవా సమితి, శివదీక్ష స్వాములు తెలిపారు.

# మేజర్ పంచాయతీ 1వ వార్డ్ మెంబర్ రావి క్రింది సుబ్బలక్ష్మను పరామర్శించిన ఎమ్మెల్యే



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 20.
ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ 1 వ వార్డు మెంబర్ రావి క్రింది. సుబ్బలక్షమ్మ, తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రిలో మోకాలు ఆపరేషన్ చేయించుకున్నది. ఈ విషయం తెలిసిన వెంటనే. ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, మరియు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, తాటిపర్తి. చంద్రశేఖర్ సోమవారము సుబ్బలక్షమను పరామర్శించారు. ఈ కార్యక్రమంల వైసీపీ మండల కన్వీనర్, గంటా.వెంకట రమణారెడ్డి, మాజీ జడ్పిటిసి అమ్మిరెడ్డి.రామిరెడ్డి, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్. మజీద్, రావి క్రింది. సుబ్బారావు, బొగ్గరపు.రమేష్,( సర్పంచ్), చిన్న గుడిపాడు సర్పంచ్ వి. పవన్, చిట్యాల.యోగి రెడ్డి, అల్లు.రాంభూపాల్ రెడ్డి, రావి కింది. రామారావు, చిట్టి. వెంకటేశ్వర్ రెడ్డి, జి.లాల్ నాయక్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల విధులు కీలకం

జిల్లా అడిషనల్ ఎస్ పి విఠలేశ్వర్



బాపట్ల నీలగిరి వార్త జనవరి 20 :
శాంతి భద్రతలు పరిరక్షించడంలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది విధులు కీలకం అని బాపట్ల అడిషనల్ ఎస్ పి టీ పి. విఠలేశ్వర్ అన్నారు.జిల్లా ఎస్ పీ తుషార్ డూడి ఐ పి ఎస్ ఆదేశాల మేరకు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి రెండు వారల మొబలైజేషన్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఎస్ పీ కార్యాలయం ఆవరణలో ఉన్న పోలీస్ పరేడ్ మైదానంలో అడిషనల్ ఎస్ పి విఠలేశ్వర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యం పెంపొం దించుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే “ మొబలైజేషన్ “ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు.పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై పోలీస్ విధులు సమర్ధ వంతంగా నిర్వహించడానికి తగిన మెళుకువలు సూచించడంతో పాటు వ్యక్తిగత జీవితంలో కుటుంబ సభ్యులకు ఇవ్వవలసిన ప్రాధాన్యత తగిన సమయం కేటాయింపు, ఆరోగ్యాన్ని పరిరక్షించుకుంటూ విధులు నిర్వహించే విధానం తదితరు విషయాల గురించి ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ ఐ మౌలుద్దీన్,వెల్ఫేర్ ఆర్ ఐ శ్రీనివాసరెడ్డి,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్మశాన వాటికల్లో వసతులు కల్పించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణంలో ఉన్న శ్మశాన వా టికల్లో వసతులు కల్పించాలని కామారెడ్డి పట్టణాభివృద్ధి సంఘం సభ్యులు సోమవారం మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇందుప్రియను కోరారు. ఈ మేరకు ఛైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. పట్టణంలో హిందూ శ్మశాన వాటికలు ఇందిరానగర్, పెద్ద చెరువు కింద ఉన్నాయన్నారు. ఈ రెండు కూడా ముళ్లపొదలతో నిండిపోయి ఎలాంటి సౌకర్యాలు లేవని తెలిపారు. ముళ్లపొదలు తొలగించి బోరు నీటి సదుపాయం కల్పించాలని కోరారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో ఇంపాక్ట్ మొదటి రోజు కార్యక్రమం విజయవంతం

## 1000కి పైగా కార్యక్రమానికి విచ్చేసిన ఎస్ఎస్సి, ఇంటర్ విద్యార్థులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద మరియు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం నాడు కళాభారతి ఆడిటోరియంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ మోటివేటర్లు వజ్జ మహేందర్, నలిని, లాబిశెట్టి మహేష్,వజ్జ నవనీత విద్యార్థులకు అవగాహన ను కల్పించడం జరిగింది...
జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని, కష్టపడితే ఏదైనా సాధించవచ్చున ని విద్యార్థులకు నమ్మకాన్ని కల్పించారు. ప్రణాళికాయుతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని,ఓటమికి కృంగిపోకూడదని దృఢ సంకల్పంతో ముందుకు వెళితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకా




నంద అధ్యక్షులు లయన్ చిలువేరి మారుతికి కళాశాలల యాజ మాన్యాలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ నార్కోటిక్స్ డిపార్ట్మెంట్ ఎస్పీ సాయి చైతన్య విద్యార్థులకు డ్రగ్స్ వల్ల ఎదురయ్యే సమస్యలను తెలియజేసి ఎవరు కూడా డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అలాంటి తప్పుడు మార్గాలలో వెళ్లే వారికి చట్టపరంగా శిక్షలు పడుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,ప్రోగ్రాం చైర్మన్,కో చైర్మన్




లయన్ ఉప్పల హరిధర్ లయన్ కైలాస్ భూపేష్,రీజియన్ చైర్మన్ విజయానంద్,ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షులు నక్క నవీన్,లైన్స్ క్లబ్ వివేకానంద కార్యదర్శి లయన్ కృష్ణ హరి, క్యాషియర్ లయన్ మురికి రాజశేఖర్,నోడల్ అధికారి షేక్ సలాం, ఆర్కే విద్యాసంస్థల సీఈవో జైపాల్ రెడ్డి,సదాశివరెడ్డి, సత్యనారాయణ,నవీన్,లైన్స్ క్లబ్ సభ్యులు ఇంపాక్ట్ మోటివేటర్లు పాల్గొనడం జరిగింది.

# పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



పెద్ద దోర్నాల నీలగిరి వార్త జనవరి 20.
ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కడప రాజు పల్లి గ్రామంలో గోనుగుంట్ల నాగేశ్వరరావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి. చంద్రశేఖర్ సోమవారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.
ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి. చంద్రశేఖర్ కు ఘన సన్మానము.
ఎర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి. చంద్రశేఖర్ కు పూల మాల లతో, శాలువాలతో, సోమవారం పెద్ద దోర్నాల్లోని నటరాజ్ సెంటర్ వద్ద, వైసీపీ నాయకులు, వైసీపీ మండల అధ్యక్షుడు, గంటా. వెంకటరమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి. రా మిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు, టీ. గాంధీ, బొగ్గర రమేష్, రావి క్రింది. సుబ్బారావు, చిట్యాల. యోగి రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, అధిక సం ఖ్యలో పాల్గొని,ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గంటా వెంకట రమణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి. రామిరెడ్డి, ముస్లిం మైనార్టీ, నాయకులు షేక్ మజీద్, గుమ్మ యల్లేష్,టి. గాంధీ, బొగ్గర.రమేష్, చిట్యాల యోగి రెడ్డి, జి.లాల్ నాయక్,అల్లు రాంభూపాల్ రెడ్డి, వి. పవన్, చిట్టే.వెంకటేశ్వర రెడ్డి, రావి క్రింది.రామారావు, పల్ల మల్లికార్జున, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో 118 దరఖాస్తులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలు పలు సమస్యలపై ప్రజావాణిలో అర్జీలను సమర్పించడం జరిగిందని, అట్టి దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ సమస్యలు, రైతు భరోసా, గ్రామ సమస్యలు, ఇతర అర్జీలు (118 ) సమర్పించారు. ఈ ప్రజావాణీలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆయా దరఖాస్తుదారునికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి




జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 26 న గణతంత్ర వేడుకలను సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలో ఘనంగా నిర్వహించుటకు అధికారులకు కేటాయిం చిన విధులను సకాలంలో ఏర్పాటుచేయాలని అన్నారు. స్టేజి, అలంకరణ, ముఖ్య అతిథి సందేశం, మైకు ఏర్పాట్లు, విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, అల్పాహారం, రాష్ట్ర స్థాయిలో సి.ఎం.క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు సన్మానం, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అం దజే యడం, తదితర కార్యక్రమాలు ఆయా అధికారులచే ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా క్విజ్ , డిబేట్ నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యానికేతన్ స్కూల్, నరసన్నపల్లి లో రోడ్డు భద్రత మరియు పౌరుల పాత్ర మీద క్విజ్ మరియు డిబేట్ నిర్వహించారు. ఇట్టి కార్యకమంలో జిల్లా రవాణా అధికారి శ్రీ కె. శ్రీనివాస రెడ్డి వివిధ విద్యాలయాల నుంచి పాల్గొన్న విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగిస్తు పౌరులు పా టించే రహదారి నియమాలని బట్టి దేశ పురోగతి ఆధారపడి ఉంటుంది అని చెప్పారు.ప్రధమ స్థానంలో నిలిచిన పబ్బ కేయూరి ఎస్ పి ఆర్ స్కూల్, ద్వితీయ స్థానంలో నిలిచిన షహన్ మూతహర్ ఆర్చిడ్ స్కూల్ తృతీయ స్థానంలో నిలిచిన నాగచంద్ర వాగ్దేవి స్కూల్ మరియు రాజా శ్రీఆంశ్ శాంతినికేతన్ స్కూల్ నిలిచారు. విజేతలను మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్, సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీమతి జె. కవిత, విద్యానికేతన్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రియా నాయుడు అభినదించారు.



# సహస్రని అభినందించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ






కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
16 ఏళ్లకే ఆఫ్రికా ఖండంలోని 18,885 అడుగుల కిలి మంజారో పర్వ తాన్ని అధిరోహించి చరిత్ర సృష్టించి తొలిసారిగా కరీంనగర్ కు విచ్చేసిన మన పెద్దపల్లి జిల్లా, గర్రెపల్లి కి చెందిన పసెడ్ల సహస్ర ను హృదయ పూ ర్వకంగా అభినందించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ.ఈ సందర్భంగా హరిక్రిష్ణ మాట్లాడుతూ సహస్ర 16ఏళ్ల వయస్సు లోనే ఇలాంటి గొప్ప సాహసం చేయడం అభినందనీయం, ఆమె మనో ధైర్యం చాల గొప్పది, మన తెలంగాణకు పేరు తీసుకురావడం గర్వ కారణం, సహస్ర గొప్ప విజయం సాధించడంలో ఆమె తల్లిదండ్రుల మరి యు ఆమె కోచ్ ఇచ్చిన ప్రోత్సహం కూడా చాల ప్రశంసనీయం అని కొని యాడారు, అదేవిధంగా వచ్చే నెలలో ఆస్ట్రేలియా ఖండంలోని కోసియాస్కో పర్వతాన్ని అదిరోహించడానికి వెళ్లనున్న సహస్రకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహస్ర తల్లి, దండ్రులు పసెడ్ల రాజు, పసెడ్ల జయ, గర్రేపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ , బోగ రమేష్ , కోచ్ శివరామకృష్ణ మరియు ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# శివదిక్ష అన్నదాన సత్రంకు వాగ్దేవి కళాశాల అధినేత దేవేందర్ రెడ్డి దంపతులు లక్ష విరాళం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో శివదిక్ష అన్నదాన సత్రంకు వాగ్దేవి కళాశాలల హన్మకొండ చైర్మన్ దేవేందర్ రెడ్డి దంపతులు సందర్శించి శాశ్వత అన్నదానం కొరకు 1,01,116/- భారీ విరాళం అందించడం జరిగింది వారికీ రాజన్న ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ సత్రం కోశాధికారి రాపెల్లి శ్రీధర్ గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్ కార్యదర్శి రమణయ్య ఆశీర్వచనం చేయించడం జరిగింది ఈ కార్యక్రమం లో శివ స్వాములు పాల్గొనడం జరిగింది మరియు సత్రం అదనపు భవనం నిర్మాణానికి తన వంతు అవసరమైన ఏర్పాట్లు చేస్తాను తెలిపారు కార్యక్రమంలో స్వాములు పాల్గొన్నరు.

# వేములవాడ మైనార్టీ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాల మరియు పాఠశాల బాయ్స్ నందు 2025 – 26 విద్యా సంవత్సరాకి గాను మైనార్టీలు మైనార్టీయేతర విద్యార్థుల నుంచి అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల మరియు పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్‌ను సందర్శించాలని లేదా వేముల వాడ మైనారిటీ పాఠశాల కళాశాల నందు ఉదయం 9 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు సందర్శించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు ఫిబ్రవరి 28 తేదీలోగా దరఖా స్తులు చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాలకు ఈ క్రింది నంబర్లకు 79950 57908 99513 66433 98852 94249 ఫోన్ చేయాలని తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2001–2002 పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో అర్బన్ ఎంఈఓ బన్నాజీ ఇంచార్జ్ హెచ్ఎం కృష్ణ వేములవాడ రూరల్ ఎంఈఓ కిషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చదువు నేర్పిన గురువులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులనునెమరువేసుకున్నారు 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం తమకు పాఠాలు బోధించి విద్య బుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు గురువులతో కాసేపు ముచ్చటించి అందరూ కలిసి ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమంలో ఆనాటి హెచ్ఎం సుజాత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన బాలెంల గ్రామ నాయకులు

## పర్యాటక అభివృద్ధి సంస్థ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి సమక్షంలో బాలెంల గ్రామం నుండి 400 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక





నీలగిరి వార్త, సూర్యాపేట:

బాలెంల గ్రామంలో సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో సంగాని జనార్ధన్ ఆధ్వర్యంలో చేరిన వార్డు సభ్యులు మరియు సుమారు నాలుగు వందల మందికి తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడేలా కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధిగా అమలు చేస్తుం దని చెప్పారు. పటేల్ రమేష్ రెడ్డి నాయకత్వంలో బాలెంల గ్రామంఎంతో అభివృద్ధి చెందిందని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. మన గ్రా మంలో పుట్టి, ముప్పై ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నానని, సర్పంచ్‌గా అవకాశం ఇచ్చారని మీ ఆశీర్వాదం తో రాష్ట్ర నాయకునిగా ఎదిగానని ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం వేస్తే గెలిచే వాడినని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ప్రజ లకు చేసింది ఏమి లేదని, గ్రామం అభివృద్ధికి నోచుకో లేదనిదుయ్యబట్టారు. గ్రామ ప్రజలు పెద్దఎత్తున పటేల్ రమేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ రమేష్ నాయుడు, సూర్యాపేట కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేం దర్, రమేష్ నాయుడు, మాజీ వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు , ఫరూఖ్, బైరబోయిన శ్రీనివాస్, రహీమ్ తుల్లా, ఉప్పల శ్రీనివాస్, మారేపల్లి ప్రభాకర్, శివరాత్రి బుచ్చిరాములు, ఆలకుంట్ల మల్లయ్య, రూపాని రమేష్, విద్యాసాగర్, నరసింహారెడ్డి, మామిడి మల్లయ్య, లక్ష్మ య్య, ఓర్సు లింగయ్య, పాల్గొన్నారు.

# సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాల నిర్వహణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాలలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క 75 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జే.పి.నడ్డా ఆదేశాల మేరకు 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' నిర్వహించబడుతుందనీ అన్నారు. ఈ వేడుకల ద్వారా భారత రాజ్యాంగ నిర్మాత గౌరవనీయులు శ్రీ డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కు నివాళులర్పించడంతో పాటు భారత రాజ్యాంగ విలువలు మరియు సూత్రాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించబడుతుందని అన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నాం అని అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "రాజ్యాంగం వర్తమానానికి మరియు భవిష్యత్తుకు మార్గదర్శి. నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే" అని అన్నారని గుర్తు చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిన్న నేడు అన్ని జిల్లా కేంద్రాల్లో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యశాలలు నిర్వహించామని జనవరి 26 వరకు కార్యక్రమాలు నిర్వహించి రాజ్యాంగ గొప్పదనం గురించి ప్రతి ఒక్కరికీ తెలియజేయటానికి ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నరేందర్, నాయకులు నంది వేణు, రవీందర్, రాజు, రమేష్ రెడ్డి, శ్రీనివాస్, రాజగోపాల్, భాలమని, మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

## 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్లు అందచేత ఇందిరా మహిళా శక్తి చీరల పథకం (యూనిఫాం) చీరల ఆర్డర్స్ అందజేత టెస్కో జీఎం అశోక్ రావు



నీలగిరి వార్త ప్రతినిధి దేవదాస్

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నదని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్లు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సోమవారం అందజేశారు ఈ సందర్భంగా టెస్కో జీఎం అశోక్ రావు మాట్లాడారు ఇందిరా మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ముందుగా ఒక చీరను అందరికీ ఒకే రంగు చీర ఆర్డర్స్ దాదాపు 4.24 కోట్ల మీటర్లు అందజే సిందని వెల్లడించారు ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలనీ ఆకాంక్షించారు ప్రభుత్వ ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ 500 కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్లు ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించారు కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్ టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు ముందు వెనక ప్రక్క వైపులకు రేడియం స్టిక్కర్స్ అంటించడం జరిగింది

## ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ రాధికా జైస్వాల్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

రాజన్న సిరిసిల్లా రవాణాశాఖ నిర్వహించిన వాహనాలకు ముందు వెనక ప్రక్క వైపులకు రెడియం స్టిక్కర్స్ అంటించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ జిల్లా లీగల్ సర్వీసెస్ అతరిటీ రాజన్న సిరిసిల్లా జిల్లా రాధికా జైస్వాల్ పాల్గొని డ్రైవర్లకు డ్రైవింగ్ లో తీసుకోవలసిన నిబంధనలు తెలిపారు తాగి డ్రైవింగ్ చేయొద్దు అధికావేగం సీట్ బెల్ట్ లేకుండా ప్రయానించవద్దని అదేవిదంగా ద్విచక్ర వాహనం నడుపువారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు ఈకార్యక్రమములో ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ మరియు కార్ లో ప్రయానించి సీట్ బెల్ట్ ధరించిన వాహన దారులకు స్వీట్స్ మరియు ఒక బహుమతి అందించారు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించకుండా వాహనము నడిపిన వారికీ గులాబీ పువ్వు ఇచ్చి సున్నితంగా మందలించారు కార్యక్రమం అనంతరం వాహన డ్రైవర్లతో ప్రమాదలు జరగకుండా వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేపించారు తన వెంట వ్యక్తి గత సహాయకులు పర్శరాములు మరియు జిల్లా రవాణా శాఖా అధికారి వి.లక్ష్మన్ మోటారు వాహన తనిఖీ అధికారి జి వంశీదర్ సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజనీదేవి పృద్విరాజ్ వర్మ కానిస్టేబుల్ రమ్య సౌమ్య ప్రశాంత్ హొంగార్డ్ ఎల్లయ్య సిబ్బంది కల్పనా శ్రావణి మరియు ట్రాక్టర్ ట్రైలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాటి రాజకుమార్ వాహన డ్రైవర్లు ఓనర్లు సుమారు వందమంది వాహన దారులు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# మత్తు మందు ఇచ్చి సొత్తు కాజేసిన నిందుతులకు జైలు శిక్ష

## ఎస్పై బొజ్జ మహేష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో కిరాయి ఇంట్లో ఉంటున్నట్టు నటించి ఇంటి యజమానికి మత్తు మందు ఇచ్చి సొమ్ముతో పరారైన నిందితునికి జైలు శిక్ష మరియు జరిమానా (భర్తకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా.

బార్యకు 1 సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమానా) జిల్లాలో నేరాలకు పాల్పడిన వారికీ శిక్షలు తప్పవు.. జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్ తెలిపారు. తేదీ 01.10.2018 నాడు ఫిర్యాదు అయిన కళ్యాణి ఇంద్రమ్మ వయసు 60 సంవత్సరాలు గ్రామం ఎల్లారెడ్డి నివాసరాలు. వృద్ధులైన ఇంద్రమ్మ మరియు కళ్యాణి శంకరయ్య బార్యభర్తలు ఇద్దరు కలిసి వారి ఇంట్లో నివాసం వుంటునరు. తేదీ: 24.9.2018 రోజున బట్టలు అమ్ముకునే వ్యక్తులగా నటించి నిందుతులు ఇద్దరూ భార్యాభర్తలు వచ్చి ఇల్లు కిరాయికి కావాలని చెప్పి కిరాయి వున్నారు. ఒక వారం రోజుల తర్వాత నమ్మించి రెండు బాటిల్ల కల్లు తీసుకొని వచ్చి రాత్రి ఒక మత్తు మందు కలిపిన బాటిల్ ఇంటి యజమనికి ఇచ్చి ఇంకో బాటిల్ తీసుకొని వెలినరు. ఇంటి యజమానులు భార్యాభర్తలు ఇద్దరు అట్టి కాల్లు తాగి పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం లేచి చూసే సరికి ఇంటి యజమాని అయిన కళ్యాణి శంకరయ్య నోటి నుండి నురుగు కారుతు చనిపోయి వున్నాడు, ఇంటి యజమాని బార్య అయిన కళ్యాణి ఇంద్రాయమ్మ మెడలో పుస్తెలతాడు మరియు కమ్మలు దొంగలించబడినవి మరియు బీరువా పగులగొట్టి డబ్బులు తీసునిపోయినారు. కొత్తగా కిరాయి వచ్చిన బార్యబర్తలు ఇద్దరు కూడా కనిపించలేరు. వీరిపై అనుమానం వచ్చి మృతుని బార్య ఫిర్యాది మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగినది. ఇట్టి దొంగతనం కేసు పరిశోధనలో భాగంగా గ్రామస్తులను, ఇతర గ్రామస్తులను విచారించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గుంటూరు జిల్లాకు చెందిన గుంజి వెంకటేశం అలియాస్ గణేష్ మరియు గుంజి దివ్య అలియాస్ లక్ష్మి నేరస్తునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది

కేసులో సాక్షులను విచారించి, సాక్షాదారాలను పరిశీలించి దొంగలించిన విషయం రుజువు కావడంతో గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ %జష్ట్ర. ఎ.=.=% వర ప్రసాద్ నిందుతునికి మూడు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు 4000 /- రూపాయల జరిమానా మరియు బార్య అయిన గుంజి దివ్య అలియాస్ లక్ష్మికి 1 సంవత్సరం జైలు శిక్ష మరియు 4000 /- రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది.

ఈ కేసును సరియగు పద్ధతిలో విచారణ చేసిన అప్పటి ఎల్లారెడ్డి సిఐ సుధాకర్, యస్ ఐ ఉపేందర్ రెడ్డి గారు, ప్రసూత పోలీసు తరపున వాదనలు వినిపించిన పీపీ రాజగోపాల్ గౌడ్ గారు, కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత సిఐ రవీంద్ర నాయక్, ప్రస్తుత ఎస్ఐ మహేష్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ సాయిలులను జిల్లా ఎస్పీ అభినందించారు.

# కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లను ఘనంగా సన్మానం చేసిన వైశ్య సంఘం అగ్ర నేతలు





నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్:–

కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియమించినబడిన వలపిశెట్టి లక్ష్మి రాజం గుప్తా , దోమకొండ శ్రీనివాస్ గుప్తా కు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మినారాయణ , మహాసభ ఉపఅధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గుప్తా , గణేష్ గుప్తా, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ గుప్తా , జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ , రాష్ట్ర మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘము నాయకులు, సన్మానం చేయడం జరిగింది.

# పోయిన ఫోను రికవరీ చేసిన ఎల్లారెడ్డి పోలీసులు: ఎస్ఐ బొజ్జ మహేష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో రెండు నెలల కింద ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన వ్యాపార వేత్త కాపర్తి బాలకిషన్ కి చెందిన ఫోను పోగొట్టుకోవడం జరిగింది. కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు. రెండు నెలల తర్వాత ఫోన్ బాధితులకి అందజేసిన ఎస్ఐ మహేష్ కుమార్ మరియు వారి బృందం.

# సర్వేల పేరుతో సంక్షేమ పథకాల అమలుకు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదర మెట్ల వెంకటేశ్వరరావు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 20

మునగాల: కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో సంక్షేమ పథకాలు అమలు జరపకుండా కాలయాపన చేస్తుందని తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావుఆరోపించారు. సోమవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీలో భాగంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికులకు 12000, రైతు భరోసా అమలు కోసం గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారని , వాటిని అమలు చేయకుండా ఈనెల 21 నుండి24 వరకు గ్రామాలలోసర్వేల పేరుతో కాలయాపన చేయడం మూలంగా అర్హులైన పేదలు సంక్షేమ పథకాలకు నోచుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26 వ తేదీన రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించి, గ్రామాలలో, పట్టణాలలో అధికారులు సర్వేలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సర్వేలలో గ్రామపంచాయతీ మున్సిపల్ అధికారులకు వచ్చినటువంటి రేషన్ కార్డు లిస్టు ఏ ప్రాతిపాదికన వచ్చిందో ప్రజలకు తెలియజేయాలని అధికారులను ప్రశ్నించారు. చాలా గ్రామాలలో ప్రభుత్వమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమిలేని వ్యవసాయ కార్మికుల పేర్లను గుర్తించి గ్రామాలలో సర్వే చేస్తున్నారని దానితో పేర్లు లేని లబ్ధిదారులు తీవ్ర ఆందోళన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయలేదని అన్నారు. ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోలేదన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని కోరారు. వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, చేతి వృత్తిదారులకు పెంచుతామని చెప్పిన పింఛన్ ను వెంటనే పెంచాలన్నారు. పేదల చేతుల్లో ఉన్న అసైన్మెంట్ భూములకు వెంటనే పట్టా హక్కులు కల్పించాలని కోరారు. ఇంటి స్థలం లేని పేదలకు ఇంటి స్థలం కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్ల ఆవిష్కరణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**
ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల వాల్ పోస్టర్లను భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే.చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి కేంద్రంగా నాలుగు రోజులపాటు జరగనున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకూ సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృంద కారత్, బంగారం బి వి రాఘవులు హాజరు అవుతారన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆ మహాసభల్లో చర్చలు జరిపి సమస్యల పరిష్కారం కోసం తీర్మానాలు చేసి పోరాటాల రూపొందిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వాటిపై చర్చలు జరిపి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిస్తామని కావున మహాసభల విజయవంతం కోసం కామారెడ్డి జిల్లా ప్రజలంతా సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ,నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ నాయకులు ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున నగరంలో వరంగల్ సిపి ఆకస్మిక తనిఖీలు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు తెల్లవారుజామున నగరంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఇందులో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ తో పాటు ఏ. టి. యం సెంటర్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్,ఏ.టి.యం సెంటర్లలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే రాత్రి సమయాల్లో పోలీస్ సిబ్బంది పనితీరు గమనించేందుకు పోలీస్ కమిషనర్ హన్మకొండ పోలీస్ స్టేషన్ కుడా తనిఖీ చేశారు. రాత్రి సమయాల్లో సిబ్బంది పనిచేస్తున్న తీరును పోలీస్‌కమిషనర్ పరిశీలించారు.

## కబ్జాలతో కుచించుకుపోతున్న ఖానాపురం చెరువుని రక్షించండి

### అధికారులకు సిపిఎం వినతి



**ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 20**
ఖానాపురం హవేలి: ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ గారు చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**
భారతీయ జనతా పార్టీ డిండి మండల శాఖ ఆధ్వర్యంలో డిండి ఎంపీడీవో కార్యాలయం ముందు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టి తహసీల్దార్ ఎంపీడీవోకి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మంజూరు చేయాలని, రైతులందరికీ రైతుబంధు ఇవ్వాలని అలాగే కౌలు రైతులు అందరికీ కూడా ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సంవత్సరానికి 12,000 రూపాయలు ఇవ్వాలని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చెప్పినటువంటి ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న స్థానిక ఎలక్షన్లలో గ్రామ గ్రామాన కాంగ్రెస్ లీడర్లని నిలదీస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది .
ఈ కా ర్యక్రమంలో నల్గొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు వాన%శీ% నరేందర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాధవరం నర్సింహా రావు ,డిండి మాజీ . ఎంపీటీసీ



ఏటి రాధిక బిజెపి దళిత మోర్చా జిల్లా నాయకులు బర్పటి కొండల్ బిజెపి గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ వడ్త్యా బిక్షపతి జాదవ్ గారు, బిజెపి మండల ఉపాధ్యక్షులు, కుంభం రామకృష్ణ బీజేవైఎం డిండి మండల అధ్యక్షులు మేళ్ల సాయికుమార్ ,కందుకూరు మాజీ ఉపసర్పంచ్ ముడి శ్రీకాంత్ బిజెపి డిండి టౌన్ అధ్యక్షులు గాయాల రాఘవేందర్ రేణయ్య,విజయ్, గెలవయ్య, సాయి, నగేష్, రమేష్,సుధాకర్,శ్రీను,శేఖర్, ఆంజనేయులు, యాదగిరి, రవి,శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, ప్రేమ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీబీ మహాజన సభలో పాల్గొన్న టీజీ క్యాబ్ ఛైర్మన్ రవీందర్ రావు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ జిల్లా సహకార ఆంధ్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీంద్రరావు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరము 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు మరియు ఆస్తులు అప్పుల మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందనీ ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల,చేనేత సహకార సంఘల ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని,కేవలం వ్యవసాయ రుణములె కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకంగా రుణ సేవలు అందిస్తున్నామనీ, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలియజేశారు.అందరి సహకారంతో ఈ బ్యాంక్ టర్నోవర్ 893 కోట్ల నుండి 2000 కోట్ల టర్నోవర్ మైలురాయి దాటిందని తెలుపుటకు సంతోషంగా ఉందని ,ఈ సందర్భంగా మాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ మన బ్యాంక్ తరఫున కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి గారు, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు, కంది శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కక్కిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దొంగల రమేష్, నాయిని రంజిత్, మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాలరావు, పోలిపాక శ్రీనివాస్, కే నరేందర్ , ఎలుగం రవి రాజా, సంజీవరెడ్డి ,డీజీఎం అశోక్,నాబార్డ్ డీడీ ఏం చంద్ర శేఖర్, మార్క్ ఫెడ్ చైర్మన్ రంగా రావు,డిసిఓలు కోదండరాం, వెంకటేశ్వర రావు, రాజేందర్ రెడ్డి, వాల్య నాయక్ , సర్దార్ సింగ్, నాగమణి, అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్, విజయ్ భాస్కర్,సురేష్ కుమార్, ఫిషరీస్ ఎడిలు హరీష్,రాజు డీజీఎం అశోక్, నాబార్డ్ చంద్ర శేఖర్, ఏజిఏంలు,కృష్ణ మోహన్,మధు, రాజు, గంప స్రవంతి ,గొట్టం స్రవంతి ఉమ్మడి జిల్లా పాక్స్ చైర్మన్లు,ఉద్యోగస్తుల పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
వరంగల్ నగర గోవిందాది కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీసమేతుండైన శ్రీ గోవిందరాజ స్వామి దివ్య సన్నిధానమందు సోమవారం ఉదయం 11 గంటలకు శ్రీ గోవిందరాజ స్వామి ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో 27వ డివిజన్ పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది. ముఖ్యఅతిథిగా వరంగల్ నగర %ూబ్రూ% నందిరాం నాయక్ స్థానిక ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ %వీ ూ% సుకూర్ విచ్చేసి పారిశుద్ధ కార్మికులకు దాదాపు 40 మంది మహిళ పారిశుద్ధ కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమంలో చేయడం జరిగినది చీరల పంపిణీ తదనంతరం శ్రీ గోవిందరాజ స్వామి దివ్యదర్శనకు ముఖ్య అతిధులు అయిన ఏసిపి నందిరాం నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ %హీూ% సుకూర్ స్వామి వారిని దర్శించుకోవడం జరిగినది ఆలయ ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి వారియోగులు లక్ష్మణ స్వామి వరయోగుల అరుణ్ స్వామి వారియోగుల మురళీ కృష్ణ స్వామి వారు ముఖ్య అతిథులకు శ్రీ గోవిందరాజ స్వామి దివ్య శుభాశీస్సులు అందించి స్వామివారి శేష వస్త్రమునుతో సన్మానించి తీర్థ శతగోప ప్రసాదాలు అందించడం జరిగినది%ఎ% స్థానిక నాయకులు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి శ్రీ మీసాల ప్రకాష్ 27 డివిజన్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు అడ్వకేట్ శ్యామ్ కృష్ణ. గొంతి మోహన్ రెడ్డి షాబోదు. యోగి. చెన్నూరి నటరాజ్. పెరుమాండ్ల రాజేందర్ గౌడ్. బండ శీను. సర్దార్ జస్వీర్ సింగ్. గూడ శారద.ఆర్పీ. ధనలక్ష్మి. శ్రీదేవి. ఆర్ పి శైలజ. బల్సుకురివాని లతోపాటు 27వ డివిజన్ సానిటరీ జవాన్ కుమారస్వామి లోతోపాటు పెద్ద ఎత్తున స్థానికులు విచ్చేసి పై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## తాసిల్దార్ కార్యాలయం ముందు జక్కాలోది గుడిసె వాసుల ధర్నా




### పట్టాలు ఇందిర ఇల్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
గుడిసె వాసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఖిలా వరంగల్ మండల%శీ% తాసిల్ కార్యాలయం ముందు జక్కలోది గుడిసె వాసులు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గుడిసె వాసుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మాలోతు సాగర్ మాట్లాడుతూ రామ సురేందర్ నగర్ గుడిసె వాసులకు వెంటనే ఇందిరమ్మ ఇండ్ల సర్వే గుడిసెలో నిర్వహించాలని గుడిసె వాసులకు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఈ ధర్నా సందర్భంగా సాగర్ డిమాండ్ చేశారు జక్కాలోది లో గుడిసెలు వేసుకొని మూడు సంవత్సరాలు అవుతున్నదీ గత ప్రభుత్వం 58 జీవో కింద వేసుకున్న గుడిసెల్ని క్రమబద్ధీకరించి ఇంటి స్థలాలు కేటాయిస్తామని వాగ్దానం చేశారు సర్వే నిర్వహించడం జరిగింది ఈ ప్రభుత్వం పేదలందరికీ స్వంత స్థలం ఉంటే ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల లోని ఇచ్చి ఇల్లు కట్టిస్తామని వాగ్దానం చేశారు వీటితో పాటుగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది ఈ పథకాలకి గుడిసె వాసులు అర్హులైనప్పటికీ గుడిసెల్లో అమలు చేయడం లేదు పైగా గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేస్తూ గుడిసెలు తొలగించాలని కుట్ర చేస్తున్నారు దీనికి వ్యతిరేకంగా గుడిసె వాసుల సంఘం తీవ్రంగా ఖండిస్తోంది ఎక్కడైతే గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న రో అక్కడే పేదలకు ఇండ్లు నిర్మించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలని అయన డిమాండ్ చేశారు ఈ ధర్నా సందర్భంగా కార్యదర్శి గణిపాక ఓదేలు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గుడిసె వాసుల సంఘం అధ్యక్షులు రామ సందీప్ కోశాధికారి బి కోటి ఆర్గనైజర్ సెక్రెటరీ ఎం ప్రత్యూష వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ అనిల్ యాకన్న పూర్ణ ఉపాధ్యక్షులు కార్యదర్శులు వెంకటేశ్వర్లు వెంకన్న బాబు విజయ్ నాయక్ ఇమ్మడి శ్రీనివాస్ వేమూనూరి స్వప్న రేవతి దీపక్ ముంతాజ్ లావణ్య రఘుపతి లావణ్య దివ్య వంశీ జామున సునీల్ సుభాష్ కళావతి అనిత పుష్ప ఆశీయా భాగ్యలతో పాటుగా పెద్ద సంఖ్యలో మహిళలు గుడిసె వాసులు ధర్నా లో పాల్గొన్నారు అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తాసిల్దార్ ఇచ్చారు ఈ ధర్నాకు కేడలప్రసాద్ ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దతుగా తెలిపారు.

## ఇంటింటి సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.
సోమవారం వరంగల్ జిల్లా జిడబ్ల్యూఎంసీ పరిధిలోని 16వ డివిజన్ జాన్ పాక ప్రాంతంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జారీ కోసం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం సర్వే కోసం నియమించిన బృందంతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన వారు ఎవరు కూడా మిస్ కాకుండా చూడాలని, రిమార్కులు సరిగా రాయాలని అన్నారు. మిస్ అయిన వారు గ్రామసభల్లో దరకాస్తూ చేసుకోవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కలెక్టర్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే వార్డు, గ్రామసభలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే నిర్వహించాలని, రోజు ఒక వార్డు లో మాత్రమే వార్డు సభలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27వ డివిజన్ పరిధిలో తెల్ల రేషన్ కార్డుల ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
27వ డివిజన్లోని సికేం హాస్పటల్ ఎదురుగా తెల్ల రేషన్ కార్డుల సర్వే ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అధికారులు టి పి సి సి కార్యదర్శి మీసాల ప్రకాష్ మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ లు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కొండా దంపతుల నాయకత్వంలో అర్హులకు సంక్షేమ పథకాలు అంతాయని అన్నారు తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు అందుతాయని అన్నారు ఈనెల 23 వ తారీఖున గురువారం ఉదయం గోవిందరాజుల గుట్ట క్రింద ఆవరణలో గ్రామసభ ఉన్నట్లు అన్నారు ఈ గ్రామసభలో అర్హులను ఎంపిక చేస్తారని అన్నారు ఈ గ్రామ సభలో తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూములు లిస్ట్ లో రానివారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో 27 డివిజన్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డ్ ఆఫీసర్స్ పాల్తి సురేష్ నాంపల్లి నితీష 27 డివిజన్ మహిళా డ్వాక్రా సంఘం ఆర్పీలు ముసిపట్ల శ్రీదేవి అరుణ వాణి తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందొద్దు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
21వ డివిజన్ ప్రజలందరికీ తెలియ పరిచేది ఏమనగా మన డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల మరియు రేషన్ కార్డుల సర్వే జరిగినది ఎవరికైనా ఇట్టి జాబితాలో సర్వే కాని వారు ఎవరైనా ఉంటే పైన తెలిపిన దరఖాస్తు ఫారాలను నింపి ఆధార్ కార్డులు జిరాక్స్ జతపరిచి 23 -01-2025 తేదీన క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో దరఖాస్తు ఇవ్వగలరు పేరు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దు నిరుపేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పథకాలు అం దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన శాసన సభ్యురాలు రాష్ట్ర మంత్రి కొండ సురేఖ ప్రజలకు మేలు జరిగే దాకా అందరికీ అన్ని ఫలాలు అందే వరకు ఇట్టి పథకాలు నిరంతరం ప్రక్రియ కొనసాగుతుంది ఎవరైతే దరఖాస్తు ఇవ్వాలనుకుంటున్నారో వారు సమయం 9:00 గంటలకు వచ్చి దరఖాస్తు చేసుకోగలరు.

# లక్ష డప్పులు సన్నాహక సభ

**ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్**

**సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలి**

**ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్, డిబీఎఫ్ అధ్యక్షుడు మాదాసి సురేష్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగలు చేస్తున్న ఎస్సీ వర్గీకరణ పోరాటం న్యాయమైనదని వెంటనే సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ప్రముఖ న్యాయవాది,అసైన్ భూమి సమితి (ఏబీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కలకోటి మహేందర్ దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న తలపెట్టిన వెయ్యి గొంతులు- లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సోమవారం హనుమకొండ వేయి స్తంభాల దేవాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు జరిగిన సన్నాహక ర్యాలీలో వారు పాల్గొని మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల చిరకాల వాంఛ అని ఇందుకోసం వారు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని,వర్గీకరణతోనే మాదిగ మరియు ఉప కులాలకు న్యాయం జరుగుతుందని దీనికి మాల సోదరులు కూడా సహకరించాలని వారి కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీఎస్,డిబీఫ్ నాయకులు మాట్ల మురళి,మోరే ఐలయ్య,జన్ను ఆనందం,సింగారపు ప్రసాద్, గొడిశాల రాణి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ 2025వ నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో జనవరి 20

ఆవిష్కరణ , తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు, శ్రీ మంగళం పూడి వెంకటేశ్వర్లుచే టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు వారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఎన్నో విధాలుగా కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఇంకా రాబోయే కాలంలో కూడ ఉద్యోగుల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు .పెద్దబోయిన నాగరాజు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యోగులు నెల నెల జీతాలు. యితర వివిధ రకాల బిల్లుల కోసం.మరియు విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బిల్లులు ఆలశ్యం అవుతున్న తరుణంలో ఉద్యోగ చైతన్య క్యంపేయినింగ్ కార్య క్రమం చేపట్టి అన్ని డిపార్ట్మెంట్ లలో ఉన్న ఉద్యోగులను కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మెమొరాండం ఇవ్వటం . రాష్ట్ర సంఘం పిలుపు మేరకు హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పక్షాన పాల్గొనటం ఇతర సంఘాలతోలో పాల్గొనటం ఇంక ఎన్నోరకాలుగా కృషి చేస్తున్న ఈ సంఘం ముందు ముందు కూడా ఉద్యోగులకు తోడుగా ఉంటాం అని అన్నారు .ఇప్పటికీ ఇంకా పెండింగ్లో ఉన్న 4 డి ఎలు, వివిధ రకాల బిల్లులు, పెన్షనర్స్ కు రావలసిన గ్రాట్యూటీ మరియు ఇతర బిల్లులు ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలని పీఆర్సీ కూడా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు . జిల్లా మహిళా అధ్యక్షురాలు వెంకటరమణ జిల్లా సంఘంలో నూతనంగా ఎన్నుకోబడిన జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీమతి గౌతమి శిల్ప డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సబ్ డివిజన్ ఖమ్మం గారికి బొకె ఇచ్చి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో శ్రీమతి గౌతమి శిల్ప గారు మాట్లాడుతూ ఈ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలపై చేస్తున్న కృషికి తన వంతు బాధ్యత అప్పగించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పదవికి .తగ్గట్టుగా ఉద్యోగుల పక్షాన నిలబడి కృషి చేయాలని సంఘంలో చేరానని అన్నారు. జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ మంగళం పూడి వెంకటేశ్వర్లు గార్కి.జిల్లా అధ్యక్షులు నాగరాజు గార్కి .మహిళా అధ్యక్షురాలు శ్రీమతి వెంకటరమణ గార్కి రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ గార్కి ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్ర్యమంలో రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ శ్రీ అక్కి కోటయ్య గారు ఖమ్మం జిల్లా ఇప్పటి వరకు డైరీ , మరియు క్యాలెండర్ లు ప్రతి సంవత్సరం విడుదల చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ చేదోడు వాదోడుగా ఉన్న మంగళంపూడి వెంకటేశ్వర్లు గార్కి ధన్యవాదాలు తెలియచేశారు

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హనుమకొండ నీలగిరి వార్త.

ఈనెల 26వ తేదీన జరుగునున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలనిర్వహణపై రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్ అండ్ బీ, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలకు అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వేడుకల ప్రారంభం నుంచి మొదలుకొని వివిధ కార్యక్రమాలు ముగిసే వరకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, డిఆర్డిఓ శ్రీను, ఆర్డీవోలు రమేష్, నారాయణ, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల్లో చోరీలకు పాల్పడుతున్న దంపతుల అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆర్టీసీ బస్ ప్రయాణికులే లక్ష్యంగా చోరీలకు పాల్పడతున్న భార్య భర్తలను హనుమకొండ పోలీసులు అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 8లక్షల 50వేల రూపాయల విలువల గల 100 గ్రాముల 5మిల్లీ గ్రాముల బంగారు అభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన దంపతులు ములుగు జిల్లా తాడ్వాయి మండలం, కాటారం గ్రామం, ప్రస్తుతం హనుమకొండ కుమార్ పల్లి నివాసం వుంటున్న చెల్ల స్వప్న (27), మద్దూరి సత్యనారయణ (38)లుగా గుర్తించడం జరిగింద. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన దంపతుల్లో భర్త అయిన సత్యానారయణ కుల వృత్తి చేసుకుని జీవిస్తుండగా, భార్య స్వప్న దివ్యాంగురాలు కావడంతో ఇంటి వద్దె వుండేది. సత్యనారయణకు వచ్చే అదాయం జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలన్నారు. ఇందు కోసం ఈ కీలాడీ దంపతులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులే లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడేందుకు సిద్దపడ్డారు. ఇందులో భాగం నిందితులు మొదటగా గత సంవత్సరం ఫిబ్రవరి, మార్చ్ నెల డిసెంబర్ నెలలలో హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్లో ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న మహిళ, వృద్దురాలి మెడలోని బంగారు పూస్తేల త్రదులను నిందితురాలు స్వప్న చోరీ చేసి తన భర్తకు అందజేసింది. ఈ దంపతులు గత నెల డిసెంబర్ నెలలో మారో మారు హనుమకొండ బస్టాండ్లో ఒకే రోజు బస్సు ఎక్కే క్రమంలో ఇద్దరు మహిళలల మెడల్లో మరియు సైడు బ్యాగులో బంగారు అభరణాలను చోరీ చేసారు. చోరీ




చేసిన సోత్తును నిందితులు తాము నివాసం వుంటున్న ఇంటిలోనే భద్రపర్చేవారు.

ఈ చోరీలపై అప్రమత్తమైన హనుమకొండ పోలీసులు సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా సూచనల మేరకు హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో టెక్నాలజీని వినియోగించుకోని బస్టాండ్లలో చోరికి పాల్పడుతున్న కీలాడీ దంపతులను గుర్తించారు. ఇందులో భాగంగా చోరీ చేసిన చోరీ సోత్తును విర్రయించి సొమ్ము చేసుకోవాలని నిందితులు ఈ రోజు హనుమకొండ ట్కెలర్స్ స్ట్రీట్లో నడిచి వెళ్ళుతున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు ఈ దంపతులపై అనమానంగా అపి తనికి చేయగా వారి వద్ద బంగారు నగలు గుర్తించిన పోలీసులు కీలాడీ దంపతులను అదుపులోకి తీసుకోని విచారించగా వీరు పాల్పడిన చోరీలను అంగీకరించారు.

నిందితుల పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన హనుమకొండ ఇన్స్పెక్టర్ సతీష్, అడ్మిన్ యస్. ఐ అశోక్ కుమార్, క్రైమ్ ఎస్.ఐ కిషోర్, ఎ.ఓ సల్మాన్పాషా, హెడ్ కానిస్టేబుళ్ళు నారాయణ, రాహుఫ్, కానిస్టేబుళ్ళు మహేష్, అశోక్, వీరన్న భాస్కర్ లను ఏసీపీ అభినందించారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి

**కార్పొరేషన్ పరిధిలోనీ వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి. జాబ్ కార్డ్ ఇచ్చి ఉపాధి హామీ పనులు చూపాలి**

**సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్**

**- ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో-జనవరి-20

ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికి వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు.హహకార్పొరేషన్ పరిధిలోహహఉన్న వ్యవసాయ కూలీలకు కూడాహహరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలోహహహపేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా కే బోలో కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనండి





**- జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్**

ఖమ్మం నీలి గిరి వార్త బ్యూరో జనవరి 20

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ భవన్లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోలో సీజన్-5 కార్యక్రమంపై పత్రికా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నౌకరి దో - నిషా నహీ అనే ప్రధాన నినాదంతో దేశ వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బిజెపి పార్టీ 2014 లో దేశంలో అధికారంలోకి వచ్చేందుకు చేసిన ప్రధాన వాగ్దానం ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అనే హామీ, కానీ నేటి వరకు ఎలాంటి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం ఈ హామీ అమలు చేయడంలో విఫలం చెందారు,దేశానికి వెన్నుముక అయినటువంటి యువత నేడు ఉద్యోగ,ఉపాధి కల్పన లేక మత్తు భారిన పడుతున్నారు అని అన్నారు. మత్తు బారిన పడిన యువత నేరాలకు పాల్పడి దేశంలో 60% యువకులు వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు, వీటన్నిటిని బీజేపీ ప్రభుత్వానికి వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణం అని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు లో యంగ్ ఇండియా కి బోలో సీజన్-5లి లో తమ యొక్క అభిప్రాయం 1 (ఒక) నిమిషం వీడియో రూపంలో చక్కగా వివరించాలి, ఆ వీడియోను లో అప్లోడ్ చేసిన తమ పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా మీ సందేశాన్ని పరిశీలించి బహుమతులతో పాటు యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ యంగ్ ఇండియా కే బోలో కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో, జాతియ స్థాయిలో ఎంపిక చేస్తారు అని అన్నారు, ఎవరైతే యువత సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అవలంబించే యువజన వ్యతిరేక విధానాలపై చక్కటి సందేశం వీడియో రూపంలో తెలుపుతారో, వారికి రాష్ట్ర స్థాయిలో కాంపెటేషన్ కు ఆహ్వానం అందుతుంది అన్నారు, అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతియ స్థాయిలో కాంపెటేషన్ ఎంపిక చేస్తారు అని అన్నారు.

రాష్ట్ర స్థాయిలో బహుమతులు
మొదటి బహుమతి- 10,000
రెండవ బహుమతి - 7500
మూడవ బహుమతి -5000
(మహిళలకు ప్రత్యేక బహుమతి)-7500
జాతీయ స్థాయిలో బహుమతులు
మొదటి బహుమతి -50,000
రెండవ బహుమతి -40,000
మూడవ బహుమతి -25,000
నాల్గవ స్థానంలో (మహిళలకు ప్రత్యేక బహుమతి) - 40,000.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, జిల్లా జనరల్ సెక్రటరీ- క్రాంతి కుమార్, నెల్లూరి ఉపేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడు- చిలుకపల్లి శ్రావన్ కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు- బానోత్ కిరణ్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు- గరిడేపల్లి కిషోర్, ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు- అందే సైదన్ రావు ,పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ- గుగులోత్ సురేష్ నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు- కోటేష్ ,రఘునాథపాలెం మండల అధ్యక్షుడు - ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన కులం మాదిగ

**డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా (జనవరి 20) అంబేద్కర్ బ్రాడ్ కాన్సెప్ట్ డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ మోహన్ రావు అధ్యక్షతన డీసీపీ పుల్ల శోబన్ కుమార్ కి సన్మాన కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ హాజరై మాట్లాడుతూ మాదిగలు విద్య ఉద్యోగ రంగాలలో రాణించాలన్నారు . రాజకీయంగా ఆర్థికంగా వ్యాపార రంగాలలో ఉద్యోగ పరంగా స్థిరపడిన మాదిగ కులస్తులందరూ పేదవారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఇలా పలుమార్లు కలుసుకోవడం వలన రకరకాల చర్చల ద్వారా ఒకరికొకరం సహాయపడగలుగుతామని, విద్య ఉపాధి పారిశ్రామిక రంగాలలో రాణించాలని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పసునూరి దయాకర్ ఏసిపి కిషోర్ కుమార్




ఆర్టీవో కొండలరావు పరంజ్యోతి డాక్టర్ అన్వేశిని కమలాకర్ మాదిగ హక్కుల దండోరా పొలిట్ బ్యూరో చైర్మన్ కొమ్ముల బాబు హనుమకొండ జిల్లా జర్నలిస్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఆర్షం రాజ్ కుమార్ డాక్టర్ పులి అనిల్ కుమార్ వీరేశం గాయకులు పాటమ్మ రాంబాబు మిట్టపల్లి సురేందర్ గారు బోడ డిన్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ దానయ్య డాక్టర్ మల్లికార్జున్ భీమదేవరపల్లి ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ తాళ్లపల్లి కిరణ్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా 5లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం బృందావన్ కాలనీ కి చెందిన పాలకుర్తి భాగ్యలక్ష్మి ఇంటి పైన బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు తగిలి గత సంవత్సరం మార్చిలో మరణించగా సోమవారం హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ తరుపున పాలకుర్తి భాగ్యలక్ష్మి భర్త మల్లయ్య కి ఎక్స్‌గ్రేషియా 5 లక్షల రూపాయల చెక్కును అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి కే.రాజు, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ తో తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డ్ సభలను పటిష్ఠంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**నిర్వహణపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి నేటి (మంగళవారం) నుండి నిర్వహించే వార్డు, గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఆర్డీవోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో గ్రామసభల సమర్ధ నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ వార్డు, గ్రామ సభ ప్రారంభం కాగానే ప్రజాపాలన గ్రామసభలో ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలపై గ్రామ ప్రజలకు వివరించాలన్నారు.ప్రభుత్వ పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులనుస్వీకరించేందుకు గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభ నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామసభలో అర్హుల జాబితాను ప్రదర్శించాలని అన్నారు. వార్డు, గ్రామ సభ నిర్వహించే షెడ్యూల్ గురించి ముందస్తుగా టాం టామ్ చేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా నోడల్ అధికారులు, ఆర్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులు ఎంపిక

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్**



ముదిగొండ నీలగిరి వార్త జనవరి 20

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్ తెలిపారు. సోమవారం ముదిగొండ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఎంపీడీవో శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్,మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్, ఏపీఎమ్ కల్పన, ఏపీఓ రంగ నాయకమ్మతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 24 వరకు మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.చివరిగా నాలుగవది ఇందిరమ్మ గృహాలు ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగిందన్నారు మండల వ్యాప్తంగా15,080 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారనీ గ్రామ సభలో అర్హత కలిగిన వారికి అందించడం జరుగుతుందన్నారు అలాగే గ్రామసభలు ప్రశాంతంగా నిర్వహించాలనీ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు పథకాలను అందించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందినీ గ్రామ సభలో పాల్గొనే ప్రతి అధికారి గ్రామ ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు గ్రామసభకు ప్రతి అధికారి సమయపాలన పాటించి గ్రామ సభలో పాల్గొనాలనీ గ్రామ సభలో అనుకోకుండా జరిగే కొన్ని సంఘటనలకు అధికారులు బాధ్యులు కావద్దన్నారు ప్రతి ఒక్కరు ఇచ్చే దరఖాస్తులను స్వీకరించాలన్నారు అధికారులు గ్రామ సభలో పాల్గొనే ప్రజలకు తప్పుడు సమాచారాన్ని ఇవ్వద్దనీ గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు గ్రామాల్లో గ్రామసభ గురించి టంకా వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, ఏఈఓలు,గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్లు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

**ఎం. బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్**

**సిఐటియు ఆధ్వర్యంలో ఐటిడిఏ పీవో రాహుల్ కి వినతి పత్రం.....**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపరెంటెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేకపోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిలకు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాలకి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్పొరేటర్ల క్రీడా పోటీలను ప్రారంభించిన మేయర్ కమిషనర్

**బల్దియా ఇండోర్ స్టేడియంలో మహిళా కార్పొరేటర్లకు క్రీడా పోటీలు**

**ఉత్సాహంగా పాల్గొన్న మేయర్ కమిషనర్ కార్పొరేటర్లు**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా కు చెందిన మహిళా కార్పొరేటర్ లకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను నగర మేయర్గుండు సుధారాణి కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడేలు సోమవారం ఇండోర్ స్టేడియంలో సంయుక్తంగా ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడా పాలసీ రూపొందించడానికి చర్యలు చేపడుతున్నారని ఇటీవల రాష్ట్ర వ్యాప్తం గా సి ఎం కప్ పేరుతో గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించారని ప్రతి సం.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బల్దియా తరపున మహిళా కార్పొరేటర్లకు బ్యాడ్మింటన్ చేస్ క్యారమ్స్ టగ్ ఆఫ్ వార్ కబడ్డీ మ్యూజికల్ చైర్ తదితర క్రీడాంశాలలో పోటీల తో పాటు పురుష కార్పొరేటర్లకు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని అంతే కాకుండా బల్దియాకు చెందిన మహిళా ఉద్యోగులు సిబ్బంది తో పాటు మీడియా ప్రతినిధులు కాంట్రాక్టర్లులకు కూడా క్రికెట్ పోటీల్లో పాల్గొనేలా పోటీలు నిర్వహిస్తున్నామని జీ డబ్ల్యు ఏం సి తరపున అందరినీ కలుపుకొని క్రీడా పోటీల్లో భాగస్వాములను చేస్తూ ఒక ఫ్యామిలీగా క్రీడా స్ఫూర్తిని చాటేలా పోటీలు నిర్వహిస్తున్నామని మేయర్ అన్నారు. ఈ సందర్భంగా మహిళా కార్పొరేటర్ లు కమిషనర్ మేయర్లు బ్యాడ్మింటన్ మ్యూజికల్ చైర్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రీడలతో పాటు రెండు జట్లుగా ఏర్పడిన మహిళా కార్పొరేటర్లు టగ్ ఆఫ్ వార్ కబడ్డీ పోటీలలో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అరుణ కుమారి జన్ను శిభారాణి పల్లం పద్మ గుండు చందన గుజ్జుల వసంత రాధికా రెడ్డి శిరీష రమా తేజస్వి విజయ శ్రీ రజాలి జక్కుల రజిత దివ్యరాణి జలగం అనిత మనసా రాంప్రసాద్ ఇమ్మడి లోహిత తో పాటు డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టి పి ఓలు రజత, రోజారెడ్డి, సుమన, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల ద్వారా లబ్ధిదారులు ఎంపిక

**విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన తహసిల్దార్ సునీతా ఎలిజిబెత్**





ముదిగొండ నీలగిరి వార్త జనవరి 20

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుండి నాలుగు ప్రతిష్టాత్మకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తహసిల్దార్ సునీతా తెలిపారు. సోమవారం ముదిగొండ రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి,ఎంపీఓ వాల్మీకి కిషోర్, మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్, ఏపీఎమ్ కల్పన, ఏపీఓ రంగ నాయకమ్మతో కలిసి వారు విలేకర్లతో మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 21 నుండి 24 వరకు మండలంలో గ్రామాల వారీగా గ్రామ సభలో నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

**రేషన్ కార్డులు పంపిణీ**

రేషన్ కార్డులు పంపిణీ అనే కార్యక్రమం నిరంతరం ప్రక్రియ అన్నారు. కుల గణనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేసి మండలంలో 1,039 మొదటి లిస్ట్ లో అందించడం జరుగుతుంది తరువాత రెండవ లిస్టులో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 2,222 మంది వారి దరఖాస్తులు పరిశీలించి మళ్ళీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అన్నారు.

**రైతు భరోసా**

ఈ పథకం ద్వారా పంట చేసిన రైతులకు రెండు విడతల్లో సంవత్సరానికి 12, వేలు అందించడం జరుగుతుంది అన్నారు. మండలంలో ఇప్పటి వరకు 303 ఎకరాలు రైతు భరోసా లో వ్యవసాయేతర భూములుగా గుర్తించినట్లు తెలిపారు.

**ఇందిరమ్మ ఆత్మీయ భరోస**

ఈ పథకం కింద గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కార్డు ఉండి, 2023 – 24 సంవత్సరంలో నెలలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలకు సంవత్సరంలో 6 వేల చొప్పున రెండు సార్లు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు మండల వ్యాప్తంగా 1,365 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు పరిశీలించినట్లు వారిని గ్రామసభలలో ఫైనల్ చేస్తారు.

**ఇందిరమ్మ గృహాలు**

ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు అధికారులు వెళ్లి సర్వే చేయడం జరిగింది అన్నారు. మండల వ్యాప్తంగా15,080 మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారనీ గ్రామ సభలో అర్హత కలిగిన వారికి అందించడం జరుగుతుందన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్

నీలగిరివార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని అన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి ఆయా మున్సిపాలిటీ లలో పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామా సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టో లో తెలిపిన ఆరు గ్యారంటీ లలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి,ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెర వేరు స్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండ దండు గా నిలవాలని కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్ ప్రజలను పాల్గొనలని కోరారు.

# సమాన పనికి సమాన వేతనం కల్పించాలి

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపు**



నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో జనవరి 19

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ అనుబంధం) రాష్ట్ర రెండవ మహాసభ నందు ఈ రోజు మహబూబాబాద్ కేంద్రంలో నీ పేరాల కట్టయ్య భవన్లో జరిగిన ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరై ప్రసంగించారు. గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో సుమారు 60 వేల మంది కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారన్నారు. పట్టణాలను శుభ్రంగా ఉంచే ఈ కార్మికులు సరైన పారితోషికం పొందడం లేదని, భారత అత్యున్నత న్యాయస్థానం 2016లో ఇచ్చిన సమాన పనికి సమాన వేతనం నిబంధన రాష్ట్రంలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం గా ₹26,000 చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రభుత్వానికి డిమాండ్లు

కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ స్థాయి హోదా కల్పించడం.

పెరిగిన పిఆర్సి ప్రకారం వేతనాలు చెల్లించడం.

కార్మికులకు అవసరమైన భద్రతా పరికరాలు, సౌకుమార్యం అందించడం. ఈ సమావేశం లో టీయసీఐ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు జి. రామయ్య కొత్తపల్లి రవి బిల్ల కంటి సూర్యం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు యాకుబ్ షావలి గోనెల రమేష్ పెద్దబోన సతీష్ తదితరులుపాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌కి వినతి పత్రం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పీకే వన్ సెంటర్ గ్రామం నందు సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయుట గురించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో ని అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ విషయం పై వారు స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో మణుగూరు పీకే వన్ సెంటర్ గ్రామస్తులు బోగే చందర్ రావు, కురం రవి, ఐతనబోయిన సతీష్,కందుకూరి వీరమల్లు తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

యశోద ఫౌండేషన్ సేవా సమితి మొదటి వార్షికోత్సవం సందర్భంగా డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే చే కేక్ కటింగ్, అన్నదానం, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక పరివర్తన యశోద ఫౌండేషన్ సేవ సమితి కార్యాలయం నందు మొదటి వార్షికోత్సవం సందర్భంగా వికలాంగులకు, వృద్ధులకు, పేదలకు బియ్యం పంపిణీ,అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనసున్న మహారాజు, పేదల పెద్దదిక్కు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొనడం జరిగింది. ముందుగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు 55 వ పుట్టినరోజు మరియు సేవా సమితి మొదటి వారి కోసం సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి వికలాంగులకు వృద్ధులకు పేదలకు బియ్యం పంపిణీ, అన్నదానం చేయడం జరిగింది. సేవా సమితి చేస్తున్నటువంటి ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్, వెంకట్ రెడ్డి, జిందా, రాజీవ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు మరియు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, జిల్లా సీనియర్ నాయకులు కొప్పుల తిరుపతి మాదిగ,పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి, అన్నదాత అప్పనదాసు బాబు, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, మర్మం చిట్టిబాబు మారం ఈశ్వర్ రెడ్డి, జాన్ కుమార్, కోట ప్రభాకర్, కుమార్, రమాదేవి, రాణి, అప్పారావు, మేడ్చల్ లక్ష్మణ్ కొమ్మ గిరి నిహాల్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు పినపాక నియోజకవర్గంలో పల్లెయాత్రలో సామాజిక కార్యకర్త కర్నె రవి

నీలగిరి వార్త భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా బ్యూరో పినపాక నియోజకవర్గంలో నందలి రెండో విడత పల్లెయాత్రలో భాగంగా మణుగూరు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటించనున్నట్లు మణుగూరు అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి తెలిపారు. ఈనెల 19వ తారీకు ఆదివారం తీర్లాపురం (విజయనగరం) లోని సమ్మక్క సారక్కల గుడి నుండి యాత్ర మొదలుపెట్టి మూడు రోజులపాటు మండలవ్యాప్తంగా విస్తృతంగా పాదయాత్ర చేపట్టి, మండలంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల గురించి తెలుసుకొని, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్తానని తెలిపారు. పల్లెయాత్రకు సంఘీభావంగా మండలంలోని వివిధ కుల సంఘాలు, రాజకీయ పార్టీలు, సామాజిక కార్యకర్తలు ప్రజా సంఘాలు మహిళా సంఘాలు అందరూ హాజరై మద్దతు ఇవ్వాలని కోరుతున్నానని తెలిపారు .

# అబ్బ చెప్పిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు



ఖమ్మం నీలిగే వార్త బ్యూరో జనవరి 20

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో జరిగిన కార్పొరేటర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్లో బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్గా కర్నాటి కృష్ణ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా శ్రీ ఎస్.కె. మక్బూల్‌కు పార్టీ నియామకపు లేఖని అందచేశారు. కర్నాటి కృష్ణ మాట్లాడుతూ, “మున్సిపల్ కార్పొరేషన్‌లో నాకు ఫ్లోర్ లీడర్గా బాధ్యతలు అబ్బ చెప్పిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు. ఈ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తాను. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, పట్టణ నాయకులు రుద్రగాని ఉపేందర్, మాటేటి నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా బయటపడ్డ నకిలీ నోట్లు

**విచారణ చేపట్టిన పోలీసులు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో భారీగా నకిలీ నోట్లు వెలుగు చూశాయి. ఈ ఘటన ప్రస్తుతం జిల్లాలో కలకలం రేపింది. మండలంలోని చద్మల్ తండాలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయంలో ప్రతి యేటా సంక్రాంతి సమయంలో 13, 14, 15 తేదీలలో మూడు రోజుల పాటు జాతర సాగుతుంది. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు హుండీలో కానుకలు చెల్లించుకుంటారు. హుండీ ఆదాయం లెక్కింపులో వచ్చిన నగదును తండా వాసులకు తక్కువ వడ్డీకి అప్పుగా ఇస్తారు. ఈసారి కూడా ఆలయ హుండీ దాదాపుగా 7.5 లక్షలు వచ్చినట్టుగా తెలిసింది. అయితే హుండీ లెక్కింపు సమయంలో అన్ని ఒరిజినల్ నోట్లే రాగా..మరుసటి రోజు తండా వాసులకు అప్పుగా ఇచ్చే సమయంలో నకిలీ నోట్లు బయటపడ్డాయి. ఇటీవల బాన్సువాడ డివిజన్ పరిధిలో సుమారు రూ.60 లక్షల నకిలీ నోట్లు చలామణి చేయడానికి ప్రయత్నించిన వారిని పోలీసులు అరెస్ట్ చేసి..నకిలీ నోట్లను సీజ్ చేసిన విషయం తెలిసిందే. నెల రోజులు కూడా గడవకముందే మళ్లీ నకిలీ నోట్ల చలామణి కలకలం రేపుతోంది. ఈ నకిలీ నోట్లు ఎక్కడినుంచి వచ్చాయి..? ఎవరు తీసుకువచ్చి చలామణి చేస్తున్నారనేది? పోలీసుల విచారణలో తేలనుంది.

# వైభవంగా తొర్రూరు శ్రీ గోదారంగనాథ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



తుర్కయంజాల్ నీలగిరి వార్త (జనవరి 20):

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధి తొర్రూరు గ్రామంలోని శ్రీ గోదారంగనాథ స్వామి దేవస్థానం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నూతనంగా ఎన్నుకోబడ్డ ధర్మకర్తలతో ఆలయంలో దేవాలయ దర్మదాయశాఖ అధికారులు దేవుని సాక్షిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా నల్లబోలు అనిల్ రెడ్డి, డైరెక్టర్లుగా సంరెడ్డి వెంకట్ రెడ్డి, మేకం ఎల్లయ్య, బాలగోని భూషణ్ గౌడ్, డప్పు సుమలత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి పూర్తి చేపిస్తానన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. నూతన పాలకమండలి దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ చైర్మన్, డైరెక్టర్లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ, వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు, తదితరులు ,భక్తులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గ్రామసభలు

హయత్ నగర్ నీలగిరి వార్త జనవరి 20:

హయత్ నగర్ మండలంలోని ఆరు రెవెన్యూ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడానికి గ్రామ సభలు ఈనెల 21వ తేదీన బాగ్ హయత్ నగర్ అన్మగల్ హయత్ నగర్ కల్సా హయత్ నగర్ కు చెందిన రైతులు వార్డ్ ఆఫీసు డివిజన్ 13 బస్తీ దావఖాన హయత్ నగర్ లో మరియు 22వ తేదీన సాహెబ్ నగర్ కాలన్ సాహెబ్ నగర్ కుర్దు కల్వంచ కు చెందిన రైతులకు శ్రీ సీతా రామాంజనేయ కళ్యాణమండపం కమ్యూనిటీ హాల్ సాహెబ్ నగర్ నందు నిర్వహించబడును అని సంబంధిత అధికారులు తెలిపారు సమయం ఉదయం 10:30 నుండి

# గొర్రెకి సిజేరియన్ చేసిన వేములవాడ పశు వైద్యుడు డాక్టర్ అభిలాష్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి దేవదాస్

వేములవాడ మండలం సంకేపల్లి గ్రామంలో ఈనడానికి ఇబ్బంది పడుతున్న గొర్రెకి వేములవాడ పశువైద్యుడు డాక్టర్ అభిలాష్ సిజేరియన్ ఆపరేషన్ చేయడం జరిగింది గొర్రె ప్రసవించడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్ని వేములవాడ వెటర్నరీ డాక్టర్ కి తెలపడంతో ప్రత్యేకంగా సర్జరీ చేసి ప్రసావం చేసినాడు.